# కొత్త కారు

"ఏమండోయ్, మిమ్మల్నే! వెనుక కారు, కొంచం ప్రక్కకు తోలండి," వెనుకసీటులో కూర్చున్న నా భార్యా రత్నం, లత హెచ్చరిక.

అసలు రెండునెలల క్రిందట కారులో యెక్కి తిరుగుతానని కలలోకూడా అనుకోలేదు. ఇంకా బాగా జ్ఞాపకంవుంది లాటరీలో కారు అడ్వర్టైజు చేసిన రోజు. ఆవేళ అన్నాను లతతో: "లతా! ఈకారు చూడు. బావుందా?"

"బాగులేకేం, మహా చక్కావుంది. నే కారులో తిరిగేయోగం యెప్పుడో? నాకంత అదృష్టం కూడానా!" అంది.

"అదేమిటి లతా, అలా అంటావు. చూడు ఈకారు మనదే!"

"మనదెట్లా అవుతుంది. నేనేం అంత పిచ్చిదాననుకున్నారా? మీకు లాటరీ అంటేనే తల తొప్పారు! నేనెన్నాళ్ళబట్టీ చెబుతున్నా 'లాటరీ గుమ దన్నా వేయండి, మనకు డబ్బు వస్తుంది' అని. నామాట మీరు వినడం యీ జన్మలో లేదు!"

"లాటరీలు మంచివికావు లతా! అదో విధమైన అంటుజాడ్యం. అంటుకుందంటే వదలదు. యిల్లు వొళ్ళు గుల్ల యేదాకా."

"నే లాటరీ పేరెత్తినప్పుడల్లా మీకు యిదొక సమాధానం దొరుకుతుంది. వెలకు

శ్రీ సోమరాజుల ప్రకాశరావు

రెండు రూపాయలు కట్టినంత మాత్రాన వికారుల మవుతామటండీ! మీరు మరీను. పోనీలెండి, నే సినిమాలు చూడడం మానుకుంటాను, ఏదైనా లాటరీ కట్టండీ."

"అలాగే లతా. యీమాటు లాటరీ కడుతాకాని, కారు మనదేనంటావా?"

"హాయ్, హాయ్! ఎంత మంచివారండి మీరు! నాపేరిట కట్టండేం? తప్పకుండా ఫస్టుప్రైజు మనదే."

లాటరీ కట్టిన నాటినుండి లత కలలకు అంతులేదు. కారుకొంటే కారుకు తగిన హోదా వుండాలి. ఇంట్లో ఒక నౌకరును పెట్టాలి. ప్రస్తుతం వుంటున్న యిల్లు మార్చి, ఒక చిన్న బంగళా అద్దెకు పుచ్చుకోవాలి. కారులో రోజూ బీచికి షికారు పోవాలి......

"ఏమండోయ్, కారులోనే మావూరికి వెళ్ళిరావచ్చండి. మనం రైళ్లలో జనసమ్మర్దంలో పడి అవస్థపడడం కన్నా హాయిగా కారులో పోవచ్చు. రైలుఖర్చులు కూడా తగ్గుతాయండి!" అంది. పాపం, పెట్రోలుకి డబ్బు ఖర్చు కాదనుకుంది.

నేనుమాత్రం వెయ్యి దేవుళ్లకు మొక్కుతున్నా కారు గాకూడదని. లత కలలు గనుక ఫలించాలంటే నాజీతం రాళ్ళు చాలక వంద రూపాయలు అప్పు పుచ్చుకోవాలసి వస్తుంది నెలకు.

లత అదృష్టమో, నా దురదృష్టమో, మొత్తానికి లాటరీలో మొదటి బహుమతి నాది. ఆస్టిన్ 1952 మోడల్ కారు. నా పెళ్లయాక రెండవ మరపురాని సుదినం ఆరోజే. ఎంతలా గౌరవించి విందుచేసింది! ఇంద్రభోగం అనుభవించానంటే నమ్మండి.

వందరూపాయలు ఫీజిచ్చి డ్రైవింగు నేర్చుకున్నాక అదే మొదటిసారి నా ముద్దుల భార్యను కారులో బయటకి తీసుకెళ్లడం.

"ఏమండీ, డ్రైవింగు పూర్తిగా నేర్చుకున్నారా?" అంది కారు తలుపు తెరుస్తూ.

"అడుగులోనే హంసపాదా? మాట్లాడక యెక్కు-పూర్తిగా నేర్చుకోకపోతే నీతాత యెవడిస్తాడనుకున్నావు లైసెన్సు?"

"అబ్బ! అదికాదండీ. మొట్టమొదటిసారి రోడ్డుమీద తోలడం కాస్త యెందుకైనా మంచిది, నెమ్మదిగా తోలండేం!"

"అలాగే" అన్నానేకాని కారు నిస్టార్టు చేసినప్పటినుంచి మా ఆవిడ చెప్పిన మాటలు గింగురుమని చెవిలో మ్రోగుతూనే వున్నాయి. "జాగ్రత్త, మొదటిదఫా కారు నడుపుతున్నారు. నన్నెక్కడైనా తోసేయకండేం."

ఎందుకో నే నొంటరిగా కూర్చుని తోలినప్పటి ధైర్యంలేదు. మనసులో భీతిగానే వుంది. దానికి తోడు మాఆవిడ వెనుకసీటునుంచి హెచ్చరిక లివ్వడం ప్రారంభించింది.

అసలు యేదైనా క్రొత్తగా నేర్చుకోవాలంటే క్రింద మీదా పడి నేర్చుకోవాలి. నా యెనిమిదవయేట సైకిలు నేర్చుకుంటున్నాను. మా అన్నయ్య నన్ను సైకిలుమీద కూర్చోబెట్టి వెనుకనుంచి ఒక్క తోపు తోశాడు. పెడలు తొక్కుతూ పోతున్నాను కాని దిగడం చేతకాలేదు. అలా వెళ్ళివెళ్ళి మంచినీళ్ల బిందె మోసుకు పోతున్న మాచమ్మమీద పడ్డాను. ఆవిడ బిందెతోసహా ధామ్మని క్రిందపడ్డది. నా గడ్డం టంగుమని నేలకు కొట్టుకుంది. ఆవిడ శాపనార్థాలలో నా గాయం నొప్పి తెలియలేదు. కాని యిప్పటికీ గడ్డంక్రింద గుర్తు కనిపిస్తుంది.

"ముందు చూడండి, ఏమిటా ఆలోచనలు కారు నడుపుతూ?" మళ్ళీ మా ఆవిడ వార్నింగు.

కారు తోలడం కష్టమే! ఎన్నని బుర్రలో జ్ఞప్తి వుంచుకోను. డ్రైవింగు మాష్టరు చెప్పిన రూల్సు: మొదటిగేయర్,




రెండవగియర్...క్లచ్, ఆక్సలరేటర్, బ్రేకు, స్టీరింగు, హారన్...క్లచ్ వేసి గియరు మార్చు...

ఇవో వక్క బుర్రలో తిరుగుతూంటే మరోవైపు ట్రాఫిక్ రూల్సు: ఎడమకు తోలు, వెనుక బళ్లకు దారివదలు. అనవసరంగా బయటికి చెయ్యి చాపకు. రోడ్డు మలుపులో సంజ్ఞయివ్వు...

ఇవి చాల వన్నట్లు వెనుకనుంచి మా ఆవిడ వార్నింగులు.

"ఏమండోయ్, మెల్లిగా! ఆ కారుని వెళ్ళనివ్వండి. ఎంత రాష్ గా పోతున్నాడో వాడు! వీళ్ళ నందరిని అరెస్టుచేసి జైళ్ళకు పంపితేకాని రోగం కుదరదు. ఇన్ని ప్రమాదాలుండవు......"

"అదుగో పోలీసువాడు చెయ్యి చూపుతున్నాడు. ఆగండీ..."

"అబ్బ! అలెట్లు చూస్తున్నారు! ఆ ఆడదాన్ని చూడకపోతే యేం మునిగింది? ఆ కుర్రాడిమీద పోనిచ్చేరు, మీ పుణ్యముటుంది......"

మా ఆవిడ ఒక్కొక్క మాట ములుకులా గుచ్చుకుంటోంది. మెత్తటి సీటుమీద కూర్చున్నానన్న మాటేగాని, ముళ్లకంపలో కూర్చున్నట్లే వుంది. ఓ అరవై రూపాయలిచ్చి డ్రైవర్ని పెట్టుకున్నా సరిపోయేది. కారులో కూర్చుని హాయిగా పోవచ్చు. అరవై రూపాయలు మిగులుతాయికదా అని నేనే డ్రైవు చేద్దామంటే మనశ్శాంతి చేకూరేటట్టు లేదు.

స్టీరింగు పట్టుకు యిటు అటు త్రిప్పుతూ జాగ్రత్తగానే పోతున్నా. కానీ మా ఆవిడ హెచ్చరికలు మాత్రం మానలేదు.

"అబ్బ! వూరుకుందూ, నీసాద!" అంటున్నా కారుకి అడ్డంగా ఓ కుక్క పరిగెత్తింది. దాన్ని తప్పించుకుందామని కారుని ప్రక్కకు త్రిప్పాను. వెనుకనుంచి యింకో కారుయాభై మైళ్లస్పీడులో దూసుకుపోయింది.

"నేనంటే మీకు కోపం కాని, ఒక్క నిమిషంవుంటే ఆ కారు మనకారుతో 'ఢీ' కొట్టుకొనేది." అంది.

ఈ హెచ్చరికలు వినలేక నా వొళ్ళు మండుతోంది. నరాలపటుత్వం సడలుతోంది.

"నీవాగడం మూలానే స్టీరింగుమీద కంట్రోలు పోతోంది," అంటూ ముందున్న అద్దంలో మా ఆవిడవైపు చూశాను. భయంతో వెలవెల బారిన మొహం.

బిత్తరచూపులు. గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకు కూర్చున్న దానిలా పిడికిట్లు గట్టిగా మూసుకుని రెండడుగుల వెడల్పు సీటువున్నా చోటే లేదన్నట్టు అంచున కూర్చుంది. ఆ దృశ్యం చూచినప్పుడు నాకే నవ్వొచ్చింది. మొగుడు కారు నడుపుతుంటే పెళ్లాం యిలా బిక్కచచ్చి కూర్చుంటుందా? ఎవరైనా చూస్తే యేమనుకుంటారు? పెళ్లాన్ని బెదిరించి కారులో కూర్చోపెట్టి తీసుకుపోతున్నాడని అనుకోరూ? ఏమిటీ పిచ్చిచేష్టలు. కానీ, యిల్లు చేరగానే దానికి కార్లో కూర్చోడమెలాగో నేర్పివ్వాలి. స్టీరింగు దగ్గర వుండిపోయాను కాని, లేకపోతేనా...?

దాని దుంపతెగ 'చచ్చింది.' బ్రేకు '...బ్రేకు...'..." మాఆవిడ అరుపు.

నా ఆలోచనలకు బ్రేకు వేసి యీ ప్రపంచంలోకి వచ్చి కారు నాపాను.

(48-వ పేజీ చూడండి)



గదా! పండక్కి వెళ్ళకపోతే కోపం వస్తుంది. నువ్వీ సాయంకాలమే లలితను తీసుకుని మీ మామగారూరు పోయి పండగ నాలుగు రోజులూ అక్కడ ఉండిరా.

రా: అదేమిటమ్మా మేమిద్దరం అక్కడికెళ్ళికూచుంటే బావ చెల్లాయివాళ్ల సంగతెవరు చూస్తారు?

సో: నేను లేనుటరా! నీకెందుకు నువ్వు పోయిరా.

రా: సరేనమ్మా నీ యిష్టం (పెద్దగా) లలితా మనం సాయంకాలం బండికి మీ వూరు పోదాం; రెడీగా ఉండు.

ప్ర: యేయ్‌జానకీ? పెట్టె బెడ్డింగు ఎక్కడివక్కడ పెట్టేసెయ్. ఇప్పుడు ప్రయాణం వద్దులే.

సో: నాయనా ఈమాత్రం దానికి కోపం తెచ్చుకోవాలా? నాతో చెప్తే సరిపోదూ.

ప్ర: మెల్లగా చెప్తే మీరు వినకపోతిరి. అందరికూతుళ్ళూ మీ కూతురులాంటివాళ్లు గాదుటండీ. యింట్లో కూతు రొకటే, కోడలొకటినా. మీ కూతురు దగ్గరనుంచి ఒక వారంరోజు లుత్తరం రాకపోతే తపించిపోతారే. అందరి తల్లులకూ అలా ఉండదూ? మీ కూతురుని కాఫీ త్రాగేవా అని పరామర్శ చేస్తారే, కోడలి సెందుకలాగే పరామర్శించరు? మీ కూతురు క్షేమం సుఖంకోసం ఆదుర్దాపడినట్లు మీ కోడలి సుఖక్షేమాలకోసం ఎందుకు ఆదుర్దా పడరు? మీ కూతురు చాకిరీచేస్తే ఎక్కడ నలిగిపోతుందో అని చూస్తారే, మీ కోడలి విషయం కూడా అలా ఎందుకనుకోరు? మీ కూతురు సుఖిస్తుంటే చూడాలని మీ కున్నట్లు యితరులకు కూడా తమ కూతుళ్ల పట్ల అలాగే ఉంటుందని ఎందుకనుకోరు.

సో: నాయనా నా బుద్ధి గడ్డితిన్నది. యిప్పుడు తెలిసొచ్చింది. ఇంక నా కూతురునూ, కోడలునూ, ఇద్దరినీ సమానంగా చూసుకొంటాను.

రా: వెళ్ళొస్తా బావగారూ?

ప్ర: పోయిరావోయ్ రామం? పెళ్లి పండుగ నాలుగురోజులూ మామగారింట్లో సంతోషంగా గడిపిరా.

ల: వెళ్ళొస్తా నన్నయ్యగారూ?

ప్ర: క్షేమంగావెళ్లి క్షేమంగా తిరిగిరా అమ్మా. ★

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశి, రాజమండ్రి.

## క్రొత్తకారు

(5-వ పేజీ తరువాయి)

కాని అప్పటికే ఆలస్యమైంది. భిక్షుకురాలి కాలికి దెబ్బ. నెత్తురు కారుతోంది.

"అప్పుడే చెప్పాను నెమ్మదిగా నడపండని. విన్నారు కారు"

నాకు కాళ్ళాడలేదు. వొళ్లు నఖశిఖ పర్యంతం కంపించి పోతోంది.

కారు ప్రమాదం!...పోలీసు!!...కేసు!!!...కోర్టు!!!! దండన!!! నలుగురిలో అవమానం!!!...ఎన్నో బుర్రలో ఒక్కమాటు గిర్రున తిరిగాయి. కాళ్లక్రింద నుంచి నేల పడిపోతున్నట్లనిపించింది. మడ్ గార్డుని గట్టిగా పట్టుకు నుంచున్నా. ఏం చేయడానికి తోచలేదు. మంచివేళ యింకెవరూ చూడ్డంలేదు. మాఆవిడ ప్రథమ చికిత్స చేస్తోంది. అబ్బ! ఫరవాలేదు. గాయం పెద్దది కాదు. ముష్టిది లేచి కూర్చుంది. నాకు కొత్త ధైర్యం వచ్చింది. గుమాలుతో చెమట తుడుచుకుంటూ 'కె రుశబ్దం వినిపించలేదూ! అలా చెవిటి దానిలా నడుస్తావు" అని గదమాయించాను తప్పు నామీదవున్నా డబ్బున్నవాడిని గనుక.

"అవును బాబయ్యా ఏదో యింట్లో చంటిపిల్లాడ్ని వదలివచ్చాను. పాలుకేవు రేంచేస్తుంటాడో అని ఆలోచిస్తూ నడుస్తుంటిని, బాబయ్యా." అంది. ఎంత అమాయికురాలు!

"రోడ్డుమీద నడుస్తున్నప్పుడు ఆలోచనలేమిటి. ఈపాటికి చచ్చేదానివి, నేను కారు నాపకపోతే," అన్నా (పచ్చి అబద్ధం!) అధికార స్వరంతో.

"చిత్తం! బాబయ్యా! క్షమించాలి."

బ్రతుకుజీవుడా! చావు తప్పి కన్ను లొట్టపోయిందన్నట్టు గండం గడిచింది. దానికి ఓరూపాయి పడేశాను. ముష్టిది గాయం బాధని మరచి: "ధర్మదాతలు, నూరుకాలాలపాటు సుఖంగా వుండాలి" అని చేతులెత్తి దండం పెట్టింది.

నామనస్సు కళవళపడింది,

"లతా యెక్కు కారు, పోదాం," అన్నాను.

"బీచికి యింకోమాటు పోవచ్చు, కారుని యింటివైపుకు త్రిప్పండి" అంది లత. ★

శతమూలికాదిలేహ్యము

లోహాభ్రకసింధూరముతో సహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎఱుపు తెలుపు మచ్చలు, బగ్గలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలబుటుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.

శ్రీ భుజంగరాజ వైద్యశాల

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.

## సినిమా వార్తలు

(43-వ పేజీ తరువాయి)

బొంబాయినుండి వెలువడే చాల చిత్రాల కంటే పాతాళభైరవి మెరుగేనని చెప్పాలి.

* * *

హిందీ సంగీత దర్శకుడు సి. రామచంద్ర స్వయంగా "ఝుంఝూర్" అనే చిత్రం తయారుచేస్తున్నాడు. అందులో కామినీ కౌశల్, సజ్జన్ నటిస్తున్నారు. రామచంద్ర సంగీతం రచిస్తున్నాడు.

## గ్రంథస్వీకారం

స్వతంత్రవాణి: కొత్త వారపత్రిక సంపాదకుడు: కాశీభొట్ల వెంకటేశ్వర్లు. వెల 2 అణాలు.

ప్రథమ సంచికలో వావిలాల గోపాలకృష్ణయ్యగారు నందికొండ ప్రాజెక్టును గూర్చిన వివరాలు ప్రచురించారు. రాజకీయాలు, సినిమా, మొదలైన మంచి శీర్షికలున్నాయి. కార్యాలయం: 43, నల్లన్న ముదలి వీధి, మద్రాసు – 14.

Edited, Printed&Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras